TGTEL/25/A1907

# అమృత్ తెలంగాణ

తెలుగు దిన పత్రిక

సంపుటి: 01 సంచిక : 258 ఎడిటర్ : సింగిడి అమృత్, తెలంగాణ మంగళవారం.14.04.2026 పేజీలు : 8, వెల:రూ.2.00

PUBLISHED FROM ADILABAD,NIRAML,MANCHIRAL,KOMARAMBHEEM, ASIFABADKARIMNAGAR,JAGITIYALA,PEDAPALLI,JAI SHANKA BHUPALLI, NIZAMABAD,KAMAREDDY,MEDCHEL,HYDERABAD

# బయో ఇంధనరంగంలో నవశకం

## రాష్ట్ర ప్రభుత్వానికి భేషజాలు లేవు : ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

## రాజకీయాలకు అతీతంగా పరిశ్రమకు ఏర్పాటుకు సహకరించాలి : మాజీ మంత్రి హరీశ్ రావు



నంగునూరు :అమృత్ తెలంగాణ: స్వచ్ఛ ఇంధన స్వప్నాన్ని సాకారం చేసే దిశగా తెలంగాణలో బయో ఇంధనరంగం నవశకం కానుందని ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం నర్మెట గ్రామంలో రూ.210 కోట్లతో నిర్మించ నున్న జూనో జుల్ బయో ఫ్యూయల్స్ ప్రయివేట్ లిమిటెడ్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంప్రెస్డ్ బయో గ్యాస్(సీబీజీ) ప్రాజెక్టు మొదటి దశకు ఆదివారం భూమిపూజ చేశారు. రాజ్యసభ సభ్యులు, సైన్స్ అండ్ టెక్నాలజీ, పర్యావరణ పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ చైర్మెన్ భువనేశ్వర్ కలిత, పర్యావరణ పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ చైర్మన్, కేరళం లోకసభ సభ్యులు ఎన్. కె. ప్రేమచంద్రన్, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు, మాజీ ఎంపీ రాయపాటి సాంబశివరావు, మాజీ రాజ్యసభ సభ్యులు వి. హనుమంతరావు, జూనో జుల్ బయో ఫ్యూయల్ ఫ్యాక్టరీ సీఈవో నాగ శరత్‌లతో కలిసి శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ.. అన్ని ప్రాంతాలు బాగుపడాలన్నదే సీఎం రేవంత్ రెడ్డి లక్ష్యమని, తమ ప్రభుత్వానికి ఎలాంటి భేషజాలు లేవని అన్నారు. గత ప్రభుత్వంలో చేపట్టిన మంచి పనులను కొనసాగిస్తున్నట్టు స్పష్టం చేశారు. పరిశ్రమ ఏర్పాటు కోసం ఆన్ లైన్లో రెండు నెలల క్రితం దరఖాస్తు చేసిందే తరువాయి పారదర్శకంగా అనుమతులు ఇచ్చి పరిశ్రమ ప్రారంభించు కోవడం జరిగిందన్నారు. పరిశ్రమల ఏర్పాటుకు రాజకీయాల కతీతంగా అందరూ సహకరించాలని కోరారు. ప్రభుత్వపరంగా సహకారం అందిస్తామని మంత్రి తెలిపారు.

రాజకీయాలకు అతీతంగా పరిశ్రమకు సహకరించాలి : మాజీ మంత్రి తన్నీరు హరీశ్ రావు

పరిశ్రమల ఏర్పాటుకు రాజకీయాలకతీతంగా ప్రతి ఒక్కరు సహకరించాలని మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంతో సిద్దిపేట ప్రాంతంలో ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ, కంప్రెస్డ్ బయో గ్యాస్ ప్రాజెక్టు ప్రారంభం అయ్యాయని తెలిపారు. సాగునీరు రావడంతో జిల్లాలో 80 వేల ఎకరంలో వరి సాగవుతుందని అన్నారు. రైతులకు వరి ధాన్యంతో పాటుగా, వరి వ్యర్ధ పదార్థాలను నుండి అదనపు ఆదాయం సమకూరే అవకాశం ఉందన్నారు. అమెరికా ఇరాన్ యుద్ధం నేపథ్యంలో కొరత నెలకొన్న ప్రస్తుత పరిస్థితుల్లో బయో గ్యాస్ ప్రాజెక్టు పరిశ్రమల ఏర్పాటు దేశానికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో తెలంగాణ వారు పరిశ్రమల స్థాపనకు ముందుకొస్తే అక్కడి వారు సహకరించాలని మాజీ రాజ్యసభ సభ్యుడు వి.హనుమంతరావు అన్నారు.

తెలంగాణ ప్రాంతంలో ఆంధ్రా ప్రాంత పారిశ్రామికవేత్తలు పరిశ్రమలు స్థాపించడం శుభ పరిణామమన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలంగాణ వారు ఎవరైనా పరిశ్రమ స్థాపనకు ముందుకు వస్తే సహకరించాలని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడుని కోరారు. పర్యావరణ పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ చైర్మెన్, లోకసభ సభ్యులు ఎన్.కె.ప్రేమచంద్రన్, రాజ్యసభ సభ్యుడు భువనేశ్వర్ కలిత మాట్లాడుతూ.. ఈ ప్రాంతానికి ప్రాజెక్టు నిర్మాణం రావడం శుభపరిణామమన్నారు. ఈ సమావేశంలో ప్రభుత్వ ఉన్నతాధి కారులు కె.శశాంక, జె.నిఖిల్ చక్రవర్తి, పి.వి.రమేశ్, ఎస్.వి.పిళ్ళై, గ్రామ సర్పంచ్ శనిగరం స్వాతి బాబు, మార్కెట్ కమిటీ చైర్మన్ దేవులపల్లి యాదగిరి, కంపెనీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# డీలిమిటేషన్, మహిళా రిజర్వేషన్లపై సీఎం రేవంత్ కీలక వ్యాఖ్యలు



హైదరాబాద్, అమృత్ తెలంగాణ: డీలిమిటేషన్, మహిళా రిజర్వేషన్ల అంశాలపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. మహిళా రిజర్వేషన్ బిల్లు ఆమోదం కోసమే పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు నిర్వహిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. డీలిమిటేషన్ అనేది రాజకీయ పార్టీలకో, ప్రభుత్వానికో సంబంధించిన అంశం కాదని స్పష్టం చేసిన సీఎం రేవంత్, దీనిని మహిళా రిజర్వేషన్లతో కలిపి చూపించడం సరైంది కాదన్నారు. అయితే కేంద్ర ప్రభుత్వం ఈ రెండు అంశాలను కలిపి వ్యూహాత్మకంగా ముందుకు సాగుతోందని విమర్శించారు.

దుష్ప్రచారం జరుగుతోంది

మహిళా రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా దుష్ప్రచారం జరుగుతోందని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. మహిళలకు ఓటుహక్కు, రాజకీయ రిజర్వేషన్లు కల్పించడంలో కాంగ్రెస్ పార్టీ కీలక పాత్ర పోషించిందని ఆయన గుర్తు చేశారు. కాంగ్రెస్ హయాంలోనే మహిళలు ముఖ్యమైన పదవులు చేపట్టిన విషయాన్ని కూడా ఆయన ప్రస్తావించారు.

రెండూ వేర్వేరు

మహిళా రిజర్వేషన్లు, డీలిమిటేషన్ రెండూ వేర్వేరు అంశాలని స్పష్టం చేసిన రేవంత్ రెడ్డి, వీటిని కలిపి బీజేపీ రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగిస్తోందని విమర్శించారు. ముఖ్యంగా 2011 జనాభా లెక్కల ఆధారంగా ఈ రెండు అంశాలను అనుసంధానించడం వెనుక రాజకీయ కుట్ర, వివక్ష ఉన్నాయని అన్నారు.

మహిళా రిజర్వేషన్ బిల్లుకు మద్దతు

మహిళా రిజర్వేషన్ బిల్లుకు తమ పూర్తి మద్దతు ఉందని ప్రకటించిన సీఎం రేవంత్, ప్రస్తుతం ఉన్న పార్లమెంట్ సీట్ల ఆధారంగానే ఈ బిల్లును అమలు చేయాలని కేంద్రాన్ని కోరారు. 2024 సార్వత్రిక ఎన్నికల సమయంలోనే ఈ బిల్లును అమలు చేసి ఉంటే, మరింత మంది మహిళలు పార్లమెంట్‌కు ఎన్నికయ్యేవారని రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు.

# దేశంలో సమగ్ర కుల జనగణన జరగాలి



హైదరాబాద్.అమృత్ తెలంగాణ: జాతీయస్థాయిలో సమగ్ర కుల జనగణన జరిగితేనే సామాజిక న్యాయం సాధ్యమవుతుందని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఆలిండియా ఓబీసీ స్టూడెంట్స్ అసోసియేషన్ (ఏఐఓబీసీఎస్ఏ) జాతీయ అధ్యక్షుడు, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ రిసెర్చ్ స్కాలర్ జీ కిరణ్‌కుమార్, డాక్టర్ వాహినిబిల్లు రచించిన "క్యాస్ట్ సెన్సెస్ డీపెనింగ్ ఆఫ్ సోషల్ జస్టిస్" (కుల గణన, సామాజిక న్యాయాన్ని మరింత లోతుగా అర్థం చేసుకోవడం) అనే పుస్తకాన్ని ఆదివారంనాడిక్కడి ప్రజాభవన్‌లో డిప్యూటీ సీఎం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జాతీయ స్థాయిలో నిర్వహించే జనగణనలో అన్ని కులాల సామాజిక, విద్య, ఆర్థికస్థాయిల్ని తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన సమగ్ర కుల సర్వే దేశానికి ఆదర్శంగా నిలుస్తుందని చెప్పారు. పుస్తక రచయితలు మాట్లాడుతూ ప్రజాస్వామ్య పరిపాలనను బలోపేతం చేయడం, సామాజిక న్యాయాన్ని మరింత లోతుగా స్థాపించడంలో కుల లెక్కింపు ప్రాధాన్యతను ఈ గ్రంథం స్పష్టంగా ప్రతిపాదిస్తుందని తెలిపారు. అనంతరం డిప్యూటీ సీఎం బీసీ ఉపాధ్యాయులు, ప్రొఫెషనల్స్, మేధావులు, విద్యార్థుల జాయింట్ యాక్షన్ కమిటీ, ఆలిండియా ఓబీసీ స్టూడెంట్స్ అసోసియేషన్ ప్రతినిధులతో భేటీ అయ్యారు.

# విజయ్ చాలా పెద్ద స్టార్- ప్రజలకు సేవ చేయడం గొప్ప విషయం : పవన్ కల్యాణ్

## జనసేనాని విత్ జెన్‌జీ కార్యక్రమంలో విజయ్ పై పవన్ కల్యాణ్ కీలక వ్యాఖ్యలు- రాజకీయాల్లో రాణించడానికి విజయ్ కు సలహా ఇస్తారా అని పవన్ కల్యాణ్ కు ప్రశ్న





అమరావతి, అమృత్ తెలంగాణ: ఇటీవల రాజకీయాల్లోకి అడుపెట్టిన తమిళనాడు ఎన్నికల్లో బరిలోకి దిగిన నటుడు విజయ్కు ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ మద్దతు తెలిపారు. విజయ్ సమర్థుడని, చాలా పెద్ద స్టార్ అని కొనియాడారు. అలాంటి వ్యక్తి ప్రజలకు సేవ చేయడం గొప్ప విషయమని అన్నారు. ఇటీవల 'జనసేనాని విత్ జెన్‌జీ' పేరుతో నిర్వహించిన కార్యక్రమంలో విజయ్‌కు సలహా ఇస్తారా అని అడిగిన ప్రశ్నకు ఈ మేరకు సమాధానిమిచ్చారు. 'నేను ఎవరికీ సలహా ఇవ్వను. నా పిల్లలకు విషయంలో కూడా అంతే. ప్రతి ఒక్కరూ తమదైన మార్గంలో ముందుకు వెళ్లగలరు. ఇక విజయ్ విషయానికొస్తే ఆయన చాలా పెద్ద స్టార్. ప్రతి పౌరుడికి రాజకీయాల్లోకి రావడానికి, పార్టీ స్థాపించడానికి హక్కు ఉంది. ఆయన ఏ పాత్రలో ఉన్నా ప్రజలకు సేవ చేయడం గొప్ప విషయమని నేను భావిస్తున్నా' అని పవన్ కల్యాణ్ తెలిపారు.

# కేటీఆర్ పాదయాత్రను స్వాగతిస్తాం: మహేశ్ కుమార్ గౌడ్



హైదరాబాద్: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేపట్టబోయే పాదయాత్రను తాము స్వాగతిస్తున్నామని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. ప్రజాస్వామ్యంలో ఎవరైనా పాదయాత్రలు చేపట్టవచ్చని చెప్పారు. రాజకీయాల్లో ప్రతి కార్యక్రమానికి తమ మద్దతు ఉంటుందని, అయితే ప్రజల మద్దతు మాత్రం కాంగ్రెస్‌కే ఉందని ధీమా వ్యక్తం చేశారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి సరైన పోటీదారులే లేరని, బీఆర్ఎస్ మళ్ళీ అధికారంలోకి వచ్చే అవకాశం లేదని ఆయన జోస్యం చెప్పారు. బీఆర్ఎస్ పేరు మార్చినా లేదా బీజేపీతో కలిసి పోటీ చేసినా కాంగ్రెస్ జైత్రయాత్రను అడ్డుకోలేరని మహేశ్ గౌడ్ వ్యాఖ్యానించారు. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రం విధ్వంసానికి గురైందని, ముఖ్యంగా సింగరేణిలో జరిగిన అక్రమ ఒప్పందాలు, అవినీతిని కార్మికులు ఎన్నటికీ మర్చిపోరని మండిపడ్డారు. బీఆర్ఎస్ పార్టీకి రాష్ట్రంలో పునరుజ్జీవం పొందే శక్తి లేదని ఆయన ఎద్దేవా చేశారు. కల్వకుంట్ల కవితకు ఫండింగ్ చేయాల్సిన అవసరం తమకు లేదని చెబుతూ, ప్రతిపక్షాల ఆరోపణలను కొట్టిపారేశారు.

# కాంగ్రెస్ సర్కార్‌పై హరీశ్ రావు ఫైర్



హైదరాబాద్:అమృత్ తెలంగాణ: పంట కొనుగోళ్లలో జాప్యం జరుగుతోందంటూ బీఆర్ఎస్ నేత హరీశ్ రావు కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. సంగారెడ్డి జిల్లా సదాశివపేటలోని శనగల కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన ఆయన రైతుల కష్టాలను అడిగి తెలుసుకున్నారు. కోటా పూర్తయ్యిందనే సాకుతో కొనుగోళ్లు నిలిపివేయడంపై అధికారులను నిలదీశారు. కాంగ్రెస్ హయాంలో రైతులు తమ పంటను మద్దతు ధరకు అమ్ముకోలేక అల్లాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి, మంత్రులు ఢిల్లీ, కేరళ పర్యటనల్లో బిజీగా ఉంటూ గాలి మోటార్లలో తిరుగుతున్నారని, వారికి నేల మీద ఉన్న రైతుల బాధలు పట్టడం లేదని విమర్శించారు. సదాశివపేట మార్కెట్‌లో ఇప్పటికే కొన్న శనగలను కూడా, బిల్లులు కావడం లేదనే సాకుతో బస్తాలు ఖాళీ చేసి రైతులకు వెనక్కి ఇచ్చేయడం అత్యంత దారుణమని ఆయన ధ్వజమెత్తారు.

# టెకీ ఫ్యామిలీ సూసైడ్ కేసులో కీలక పరిణామం




హైదరాబాద్: అమృత్ తెలంగాణ: హైదరాబాద్ శివారు చర్లపల్లిలో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ విజయశాంతి రెడ్డి తన ఇద్దరు పిల్లలతో కలిసి ఆత్మహత్య చేసుకున్న ఘటనలో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఆస్తి కోసం తన అత్తమామలు, బామ్మర్ది పెట్టిన మానసిక క్షోభ తట్టుకోలేకే తన భార్య ఈ దారుణ నిర్ణయం తీసుకుందని భర్త సురేందర్ రెడ్డి పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు కొత్త మలుపు తిరిగింది. ఈ ఏడాది జనవరి 31న విజయశాంతి రెడ్డి (38), ఆమె కుమార్తె చైతన్య రెడ్డి (18), కుమారుడు విశాల్ రెడ్డి (17) చర్లపల్లి-ఘట్‌కేసర్ మధ్య గూడ్స్ రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్న విషయం తెలిసిందే.

ఈ ఘటనపై తాజాగా మేడిపల్లి పోలీసులను ఆశ్రయించిన సురేందర్ రెడ్డి.. తన అత్త పుష్పలత, బామ్మర్ది చిరంజీవి, అతని భార్యపై తీవ్ర ఆరోపణలు చేశారు. "నా భార్య, పిల్లలు ఆత్మహత్య చేసుకునేంత పిరికివాళ్లు కాదు. సొంతవాళ్లే నమ్మించి మోసం చేశారు. ఆస్తి కోసం తీవ్రంగా వేధించి, మానసికంగా కుంగదీసి వారి చావుకు కారణమయ్యారు" అని ఆయన తన ఫిర్యాదులో పేర్కొన్నారు. వారు చనిపోయిన 25 రోజులకే అత్త, బామ్మర్ది కలిసి తనను ఆస్తి కోసం బెదిరించడం మొదలుపెట్టారని సురేందర్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.

భార్యాపిల్లలు చనిపోయిన వెంటనే ఇంట్లో ఉన్న కేజీన్నర బంగారం, రూ.1.40 కోట్ల నగదును తన అత్త పుష్పలత గుట్టుచప్పుడు కాకుండా తీసుకెళ్లిందని ఆయన ఆరోపించారు. ఇప్పుడు తనను కూడా టార్గెట్ చేశారని, తనకు ప్రాణహాని ఉందని ఆయన వాపోయారు. తాను కూడా చనిపోతే ఆస్తి మొత్తం వారికే దక్కుతుందనే దురుద్దేశంతో తనను అంతం చేయాలని చూస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఒకవేళ తనకు ఏమైనా జరిగితే ఆస్తి మొత్తం తన తల్లిదండ్రులకు లేదా ఏదైనా ట్రస్టుకు చెందేలా వీలునామా రాస్తానని, తన కుటుంబాన్ని నాశనం చేసిన వారికి ఒక్క పైసా కూడా దక్కనివ్వనని సురేందర్ రెడ్డి స్పష్టం చేశారు.

# నిర్మల్‌వాసులు చిత్రసీమలో అడుగు పెట్టడం అభినందనీయం: మున్సిపల్ వైస్ చైర్మన్ అప్పల గణేష్ చక్రవర్తి





క్లాప్స్ కొట్టి సినిమా షూటింగ్ పనులను ప్రారంభించిన మున్సిపల్ వైస్ చైర్మన్ అప్పల గణేష్ చక్రవర్తి

నిర్మల్ జిల్లా ఏప్రిల్ 13 అమృత్ తెలంగాణ నిర్మల్ అంటేనే ఇక చరిత్రత్మాక ప్రాంతమణి, చలన చిత్రాల షూటింగ్ కి అనువైన ప్రాంతమని నిర్మల్ మున్సిపల్ వైస్ చైర్మన్ అప్పాల గణేష్ చక్రవర్తి అన్నారు.కొప్పుల క్రియేషన్స్ ఆధ్వర్యంలో ద ఎంప్టీ సీట్ చిత్రం ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ నిర్మల్ పట్టణం నుండి చలన చిత్ర నిర్మాతలు, దర్శకులుగా ఎదగడం హర్షనియమన్నారు. పట్టణంలో కోటలు, బురుజులు, గొలుసుకట్టు చెరువులు ఎంతో ఆకట్టుకునే ప్రాంతమని ,జిల్లా నలుమూలల పర్యాటక ప్రాంతంగా బాసర సరస్వతి,కుంటాల జలపాతం, కవ్వాల్ అభయారణ్యం, గోదావరి సహియద్రి ప్రాంతాలు ఉన్నాయన్నారు. ఇక్కడి ప్రాంతాలను చలన చిత్రాల్లో చూయిస్తే ఈ ప్రాంతంతో పాటు, స్థానికులకు ఎంతో ఉపయోగ కరంగా ఉంటుందన్నారు. మొట్టమొదటి సారిగా దర్శకులు, నిర్మాతలుగా అడుగుబెడుతున్న ద్యాగ స్వామి, కొప్పుల చిన్నయ్యకు అభినందనలు తెలిపారు.

# ప్రభుత్వ డిగ్రీ కాలేజీ భైంసా లో ఘనంగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ముందస్తు జయంతి వేడుకలు



డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ముందస్తు జయంతి వేడుకల్లో మాట్లాడుతున్న బైంసా డిగ్రీ కళాశాల అధ్యాపకులు

నిర్మల్ జిల్లా బైంసా ఏప్రిల్ 13 అమృత్ తెలంగాణ బైంసా ప్రభుత్వ డిగ్రీ కళాశాల, లో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్, ముందస్తు జయంతి వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించబడ్డాయి. ప్రభుత్వ పాలన మరియు రాజనీతి శాస్త్ర విభాగాల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం విద్యార్థుల్లో కొత్త ఉత్తేజాన్ని నింపింది. ఈ సందర్భంగా కళాశాల ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ డాక్టర్ రఘునాథ్ మాట్లాడుతూ, అంబేద్కర్ గారి జీవితం నేటి యువతకు గొప్ప ప్రేరణ అని పేర్కొన్నారు. ఎన్నో కష్టాలు ఎదురైనా పట్టుదలతో చదివి ప్రపంచ స్థాయికి ఎదిగి, భారతదేశానికి గౌరవం తెచ్చిన మహానుభావుడని కొనియాడారు. అస్పృశ్యత నిర్మూలన, సమానత్వం, మహిళాభివృద్ధి కోసం ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశానికి రాజ్యాంగాన్ని రచించి దేశ స్థిరత్వానికి బలమైన పునాది వేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐక్యూ ఏసీ సమన్వయకర్త డాక్టర్ రవి కుమార్, డాక్టర్ జే భీమారావు, డాక్టర్ శంకర్, డాక్టర్ కొసరి సంతోష్, డాక్టర్ ఓం ప్రకాష్, రామ్ మోహన్ తదితర అధ్యాపకులు, సిబ్బంది మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి : జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



నిర్మల్ కలెక్టరేట్లో గ్రీవెన్స్ లో పాల్గొన్న కలెక్టర్ ప్రజల సమస్యలను తెలుసుకుంటున్న దృశ్యం



హాజరైన అన్ని శాఖల అధికారులు

నిర్మల్ జిల్లా ఏప్రిల్ 13 అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని, ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను స్వయంగా స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రతి దరఖాస్తును సంబంధిత శాఖల అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి, తక్షణమే స్పందించాలని సూచించారు. మండలాల వారీగా పెండింగ్‌లో ఉన్న ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజల సమస్యలను సంబంధిత శాఖలు పరస్పర సమన్వయంతో పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ప్రజలు విద్య, వైద్యం, ఇందిరమ్మ ఇండ్లు, పింఛన్లు, భూ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులను సమర్పించారు. ప్రజావాణి కార్యక్రమం అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను వేగవంతం చేసి సమయానికి పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. మండల ప్రత్యేక అధికారులు ప్రభుత్వ వసతి గృహాలను నిరంతరం తనిఖీ చేయాలని తెలిపారు. అలాగే, ముఖ్యమంత్రి బాసర పర్యటనను విజయవంతంగా నిర్వహించినందుకు అధికారులను అభినందించారు.

ఇంటర్మీడియట్ పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించినందుకు సంబంధిత అధికారులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, ఆర్డీఓ రత్నకళ్యాణి, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రైతులు ఆందోళన చెందవద్దు..అంతటా మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తాం : ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్



మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రామారావు పటేల్

నిర్మల్ జిల్లా బైంసా ఏప్రిల్ 13 అమృత్ తెలంగాణ ముధోల్ నియోజకవర్గం రైతులు తమ పంటను తక్కువ ధరకు అమ్మి నష్టపోవద్దని నియోజకవర్గం లో రైతాంగానికి సరిపడ మొక్క జొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తామని ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ తెలియజేశారు.సోమవారం భైంసా పట్టణంలోకూవీజ మార్కెట్ యాడ్ లో మక్క కొనుగోలు కేంద్రాన్ని చైర్మన్ ఆనందరావు పటేల్ గారు బిజెపి పట్టణ అధ్యక్షులు రావుల రాము గారు మాజీ మున్సిపల్ చైర్మన్ బాజనోల్ల గంగాధర్ గారుగ్గాజ సల్లి రమేష్ గారు కౌన్సిలర్ చర్ల సుభాష్ గారు చింత పండు మహేష్ గారు ప్రారంభించడం జరిగింది

.. రైతుల పంటను పూర్తి స్థాయి లో ప్రభుత్వం కొనుగోలు చేసేలా చర్యలు చేపట్టనున్నట్లు ముధోల్ తాలూకా ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్ గారు తెలియజేయడం జరిగింది కొన్ని చోట్ల కేంద్రాలను ప్రారంభించడం జరిగిందని, అవసరమైన చోట్ల కేంద్రాలు ఏర్పాటు చేస్తామని చెప్పారు.. ఈ పాటికి సమస్య ను అధికారులకు, సంబంధిత మంత్రి కి తెలియజేయడం జరిగిందన్నారు.

# మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలి..



మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారికి వినతి పత్రం అందజేస్తున్న బీఆర్ఎస్ దిలావర్పూర్ మండల నాయకులు

నిర్మల్ జిల్లా దిలావర్పూర్ ఏప్రిల్ 13 అమృత్ తెలంగాణ దీలావర్పూర్ మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు మొక్కజొన్న కేంద్రాలు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు వినతి పత్రం అందజేశారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల్ కన్వీనర్ ఏలాల చిన్నారెడ్డి రాథోడ్ అశోక్ నిర్మల్ గ్రీన్ ఇండియా ఛాలెంజ్ జిల్లా అధ్యక్షులు నర్సాపూర్ బిఆర్ఎస్ మండల కన్వీనర్ తోడిశెట్టి సుధన్, సురేష్ ఎంపీటీసీ ఎక్స్ విట్టల్ మాజీ సర్పంచ్ జాన్ సత్యం అన్వర్ ఖాన్ రాజేష్ నాయక్ షేక్ హారున్ మహేష్ తదితరులు కార్యకర్తలు పాల్గొన్నారు

# ఖుతుబోద్దీన్ పాషా, అజీమ్ కుటుంబాలకు డాక్టర్ రఘు పరామర్శ




మెట్‌పల్లి అమృత్ తెలంగాణ ఏప్రిల్ 13: కాంగ్రెస్ పార్టీ పట్టణ మాజీ అధ్యక్షుడు మహమ్మద్ ఖుతుబోద్దీన్ పాషా మరియు మెట్‌పల్లి ప్రెస్ క్లబ్ ప్రింట్ మీడియా ప్రధాన కార్యదర్శి మహ్మద్ అజీమ్ ల తల్లి మృతి పట్ల నిత్య సాయి ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ రఘు సంతాపం వ్యక్తం చేశారు. గత రెండు రోజుల క్రితం వీరి తల్లి మరణించగా,

సోమవారం డాక్టర్ రఘు అల్లాడి ప్రవీణ్ నల్ల వెంకట్ లు వారి నివాసానికి వెళ్లి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్న వారు, కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. మృతురాలి ఆత్మకు శాంతి చేకూరాలని, ఈ కష్ట సమయంలో ఆ కుటుంబానికి మనోధైర్యం కలగాలని వారు ఆకాంక్షించారు.

# అమ్మ నాన్న ఫెయిల్ అయ్యా కానరాని లోకాలకు వెళ్తున్న..నన్ను క్షమించి మర్చిపోండి ఇంటర్ విద్యార్థి మనీ వర్ధన్, ఆత్మహత్యగాధ



ఇంటర్ ఫెయిల్ అయి మనస్థాపం చెంది చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న దృశ్యం



ఆత్మహత్యకు పాల్పడ్డ ఇంటర్ విద్యార్థి మనీ వర్ధన్ ఫైల్ ఫోటో

నిర్మల్ జిల్లా నర్సాపూర్ జి ఏప్రిల్ 13 అమృత్ తెలంగాణ నర్సాపూర్ జి మండలంలోని గొల్లమడ గ్రామంలో ఇంటర్ ఫలితాలు ఫెయిల్ అయ్యానని మనస్థాపంతో ఊరు బయట ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసుల స్థానికుల వివరాల ప్రకారం.. గొల్లమడ గ్రామానికి చెందిన తండ్రి గొల్ల శివాజీ, తల్లి రజిత,ల దంపతుల కుమారుడు మనివర్ధన్ (17) ఆదివారం ఇంటర్ పరీక్షల ఫలితాలు విడుదల చేయగా ఆ ఫలితాలలో ఫెయిల్ అవ్వడంతో తీవ్ర మనస్థాపానికి గురై కలత చెంది ఊరు బయట చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. జీవితమంటే అవగాహన లేని వయసులో విద్యార్థులు మార్కులు, ర్యాంకులు రాలేదని ఆత్మహత్యలకు పాల్పడుతుండటం ఆందోళన కలిగిస్తోంది. ఇంటర్ పాస్ అయితేనే జీవితంలో పాస్ అయినట్లు కాదని అవగాహన లేక చిన్నతనంలోనే జీవితాన్ని చాలిస్తున్నారు. విద్యార్థులు. మార్కులు,ర్యాంకులు వేటలో కార్పొరేట్ కాలేజీల ప్రచారంలో.. సమాజంలో టెన్త్,ఇంటర్ పాస్ అవడం అంటే పరువుతోకూడిన పనిలా మారిపోయింది. ఈ పరిస్థితులలో విద్యార్థులు క్షణికావేశంలో తనువు చాలిస్తున్నారు. అందరితో కలివిడిగా ఉండే మనివర్ధన్ ఆత్మహత్యతో కుటుంబ సభ్యులు గ్రామస్తులు తీవ్ర దుఃఖంతో కన్నీటి పరమతమయ్యారు . పరీక్షల ఫలితాలు ఫెయిల్ అయినంత మాత్రాన విద్యార్థులు మనస్థాపంతో ఆత్మహత్యలకు పాల్పడవద్దని, ఆత్మ ధైర్యంతో ముందుకు వెళ్లాలని పలువురు సూచిస్తున్నారు.

# జాతీయ రోడ్డు భద్రతా ఎక్సలెన్స్ అవార్డు-2026' ఆదిలాబాదు జిల్లా రవాణా శాఖ కైవసం- అభినందించిన జిల్లా కలెక్టర్ రాజర్షిషా




అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ రోడ్డు భద్రతపై ఆదిలాబాద్ జిల్లా యంత్రాంగం, రవాణా శాఖ చేపట్టిన వినూత్న ప్రచారానికి జాతీయ స్థాయిలో అరుదైన గుర్తింపు లభించింది. రవాణా రంగంలో విశేష కృషి చేసినందుకు గాను ఆదిలాబాద్ జిల్లాకు 2వ జాతీయ రోడ్డు భద్రతా ఎక్సలెన్స్ అవార్డు–2026' దక్కింది. బెంగళూరులో జరిగిన ప్రతిష్టాత్మక కార్యక్రమంలో ఈ పురస్కారాన్ని జిల్లా రవాణా శాఖ అధికారులు అందుకున్నారు. క్షేత్రస్థాయిలో రవాణా నిబంధనల అమలుతో పాటు, ప్రజల మనసులను హత్తుకునేలా చేపట్టిన ఈ కార్యక్రమాల అమలుతో జాతీయ స్థాయి పురస్కారం దక్కింది. ఈ సందర్భంగా సోమవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో రవాణా శాఖ అధికారులు జిల్లా కలెక్టర్ రాజర్షిషా ను మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లాకు దక్కిన ఈ గౌరవం పట్ల కలెక్టర్ హర్షం వ్యక్తం చేస్తూ వారిని అభినందించారు.

ఇదే ఉత్సాహంతో జిల్లాలో రోడ్డు భద్రతను మరింత కట్టుదిట్టం చేయాలని ఆయన సూచించారు. అనంతరం రవాణా శాఖ ఆధ్వర్యంలో రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా అరైవ్ అలైవ్ ఏప్రిల్ 13 నుండి 18వ వరకు నిర్వహించే వారోత్సవాలకు సంబంధించిన ప్రత్యేక కరపత్రాలు, స్టిక్కర్లు, బ్యానర్లను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రవాణా శాఖ అధికారి రవీందర్ కుమార్, డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ శ్రీనివాస్, మోటార్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్ కె. హరీంద్ర కుమార్, అసిస్టెంట్ మోటార్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్లు, ఆర్టీసీ డిప్యూటీ ఆర్ఎం, డిఎం, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# నటనలో ప్రతిభకు మెరుగులు..రవీంద్రభారతిలో ఘనంగా శ్రీ అన్నపూర్ణ క్రియేషన్స్ యాక్టింగ్ వర్క్‌షాప్..

ఏప్రిల్ 13 అమృత్ తెలంగాణ : వెండితెరపై రాణించాలనే ఆకాంక్షతో వచ్చే ఔత్సాహిక నటీనటుల కోసం 'శ్రీ అన్నపూర్ణ క్రియేషన్స్- ఆధ్వర్యంలో రవీంద్రభారతిలోని పైడి జైరాజ్ ప్రివ్యూ థియేటర్‌లో నిర్వహించిన ఒక రోజు శిక్షణ శిబిరం (Acting Workshop) విజయవంతమైంది. 80 మంది యువతీ, యువకులు పాల్గొన్న ఈ కార్యక్రమంలో సినీ ప్రముఖులు అతిథులుగా విచ్చేసి, నటనలోని మెళకువలను వివరించారు.

అతిథుల ప్రసంగాలు–ముఖ్యాంశాలు:

నటుడు కిషోర్ దాస్ మాట్లాడుతూ "నటన అనేది కేవలం సంభాషణలు చెప్పడం మాత్రమే కాదు, అది ఒక నిరంతర తపస్సు. నటుడికి పరిశీలన శక్తి చాలా ముఖ్యం. సమాజంలోని పాత్రలను గమనిస్తూ, డైలాగులు లేనప్పుడు కూడా కళ్లతో భావాలను పలికించగలగాలి. ప్రతిభతో పాటు అంకితభావం కలిస్తేనే వెండితెరపై రాణించగలరు" అని తెలిపారు. నటుడు బబ్లు మాట్లాడుతూ "సినిమా రంగంలో నెగ్గుకురావాలంటే టాలెంట్‌తో పాటు క్రమశిక్షణ, సమయపాలన (Punctuality) అత్యంత కీలకం. సెట్స్‌కి వెళ్ళే ముందే మీ పాత్రపై మీకు పూర్తి అవగాహన ఉండాలి. దర్శకుడు ఏం కోరుకుంటున్నారో అర్థం చేసుకుని, దానికి అనుగుణంగా మిమ్మల్ని మీరు మల్చుకోవాలి.

# సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో కుల నిర్మూలన వారోత్సవాలు

అమృత్ తెలంగాణ : జ్యోతిరావు పూలే, అంబేద్కర్ జయంతి సందర్భంగా హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో కుల నిర్ములన వారోత్సవాలు విజయవంతంగా జరుగుతున్నాయి. కుల నిర్మూలనపై వివిధ రకాల ప్రదర్శనలు ఆకట్టుకుంటున్నాయి. ఆట పాటలతో, నృత్య ప్రదర్శనలతో కులం పేరుతో జరుగుతున్న ఆకృత్యాలను, దాడులను కండ్లకు కట్టిన్నట్లు తెలియజేస్తున్నారు. ఓట్ల సమయంలో కులంపేరుతో రాజకీయ నాయకులు చేస్తున్న గారడీలను నాటక ప్రదర్శనతో తేటతెల్లం చేశారు పూలే, అంబేద్కర్ ఆశయాలతో కులరహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పలువురు వక్తలు కాంక్షించారు. మూడు రోజుల నుంచి కొనసాగున్న వారోత్సవాలకు భారీ యెత్తున్న ప్రజలు తరలివచ్చారు. అదే విధంగా సమాజంలో కులం పేరుతో జరిగిన దాడులను ఫొటో ప్రదర్శన రూపంలో అందుబాటులో ఉంచారు. ఈ నెల 11 నుంచి 14 వరకు కుల నిర్మూలన వారోత్సవాలు జరగనున్నాయి.

# యామాపూర్ లో ఘనంగా లక్ష్మి వెంకటేశ్వరస్వామి ఉత్సవాలు

## ప్రత్యేక పూజలు నిర్వహించిన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు





ఇబ్రహీంపట్నం అమృత్ తెలంగాణ ఏప్రిల్ 13: కోరుట్ల నియోజకవర్గం ఇబ్రహీంపట్నం మండలం యామాపూర్ లోసోమవారం లక్ష్మి వెంకటేశ్వరస్వామి జాతర ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు

ఈ ఉత్సవలలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వడి కృష్ణారావు పాల్గొనిస్వామి అమ్మవారలకు ప్రత్యేక పూజలు నిర్వహించారుఈసందర్భంగాగ్రామ ము పక్షాన ఆలయ అర్చకులు కృష్ణారావు ను ఘనంగా సన్మానించి తీర్థ ప్రసాద వితరణ చేశారు

కార్యక్రమం లో స్థానిక సర్పంచ్ నా గేష్ ఇబ్రహీంపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎల్లాల వెంకటరెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కూడా శ్రీకాంత్ రెడ్డిమండల పరిషత్ మాజీ అధ్యక్షుడు దేవేందర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ భూస రాజేశ్వర్ రామరాజు గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాలో ఉన్న నాయకులు కార్యకర్తలు భక్తులు పాల్గొన్నారు

# రోడ్డు భద్రతా నియమాలు ప్రతి ఒక్కరు పాటించాలి : అరేవు ఆలైవ్ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం ఎస్సై నవీన్ కుమార్








ఇబ్రహీంపట్నం అమృత్ తెలంగాణ: ఏప్రిల్ 13 జగిత్యాల జిల్లా ఎస్పీ A. అశోక్ కుమార్ ఆదేశాల మేరకు ఇబ్రహీంపట్నం మండల పరిధిలో అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలను దృష్టిలో ఉంచుకుని, ఇబ్రహీంపట్నం సబ్ ఇన్స్పెక్టర్ G. నవీన్ కుమార్ గారి ఆధ్వర్యంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ప్రజల్లో అవగాహన కల్పించే కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం డిప్యూటీ తహసీల్దార్, రెవెన్యూ అధికారులు, పంచాయితీ కార్యదర్శి లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా SI నవీన్ కుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలను పాటించాలని,ఇటీవల జరిగిన పలు రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణం డ్రైవర్ల నిర్లక్ష్యమేనని తెలిపారు. ర్యాష్ డ్రైవింగ్, హెల్మెట్ లేకుండా బైక్ నడపడం, సీట్ బెల్ట్ ధరించకపోవడం, మద్యం సేవించి డ్రైవింగ్ చేయడం, సెల్‌ఫోన్ ఉపయోగించడం వంటి చర్యలు ప్రమాదాలకు దారి తీస్తున్నాయని చెప్పారు. వాహనదారులు తమ భద్రత కోసం, తమ కుటుంబాల కోసమే ట్రాఫిక్ నియమాలు పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పోలీస్ అధికారులు ప్రజాప్రతినిధులు ప్రజలు యువత అందరితో రోడ్డు భద్రతా నియమాలను పాటిస్తామని, మిగతా వారితో పాటించేలా చేస్తామని ప్రమాద రహిత ప్రాంతంగా ఏర్పాటుకు తమ వంతు కృషి తప్పక చేస్తామని ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. కార్యక్రమంలో SI గారు, బ్లూ క్లోట్స్, స్థానిక ప్రజా ప్రతినిధులు, ప్రజలు, యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఏప్రిల్ 16న 'ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక' మండల స్థాయి సదస్సులు: జిల్లా కలెక్టర్ రాజర్షి షా








అమృత్ తెలంగాణ అదిలాబాద్ న్యూస్ జిల్లాలో ఏప్రిల్ 16వ తేదీన నిర్వహించనున్న 'ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక' మండల స్థాయి సదస్సులను అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి గూగుల్ మీట్ నిర్వహించి ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక' మండల స్థాయి సదస్సుల నిర్వహణ, వేసవిలో త్రాగునీటి సరఫరాపై కార్యాచరణ ప్రణాళిక పై సంబంధిత శాఖల అధికారులతో ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఈ నెల ఏప్రిల్ 16వ మండల సదస్సులలో ప్రజాప్రతినిధులందరినీ భాగస్వాములను చేయాలని సూచించారు. సదస్సుల నిర్వహణలో భాగంగా పోషణ్ మాస్ స్టాల్స్‌తో పాటు గర్భిణీలకు సీమంతాల కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నానో యూరియా, పంటల మార్పిడి, సాయిల్ హెల్త్ కార్డ్‌ల ప్రయోజనాలపై రైతులకు అవగాహన కల్పించాలన్నారు. గత పది రోజులుగా జిల్లాలో జరిగిన పారిశుద్ధ్య పనులు, ఫైల్ క్లియరెన్స్, హెల్త్ వారోత్సవాల విజయాలను ఫోటోలతో కూడిన ఇన్ఫోగ్రాఫిక్ ప్రజెంటేషన్ ద్వారా సదస్సులో వివరించాలని ఎంపీడీఓలను ఆదేశించారు. అలాగే, బాల్య వివాహ రహిత పంచాయతీలుగా తీర్మానం చేసిన గ్రామాలకు ప్రత్యేక గుర్తింపునివ్వాలని సూచించారు. వేసవి తీవ్రత దృష్ట్యా త్రాగునీటి సమస్య తలెత్తకుండా ఆర్డబ్ల్యూఎస్ అధికారులు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. మిషన్ భగీరథకు అంతరాయం కలిగితే ప్రత్యామ్నాయ వనరులను సిద్ధం చేయాలని, అవసరమైతే ట్యాంకర్ల ద్వారా ప్రజల నివాసాల వద్దకే నీటిని సరఫరా చేయాలని స్పష్టం చేశారు. అన్ని అంగన్వాడీ కేంద్రాలకు విద్యుత్, త్రాగునీటి సౌకర్యాలను యుద్ధ ప్రాతిపదికన కల్పించాలని సంబంధిత అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సదస్సుల్లో అంగన్వాడీ టీచర్లకు మొబైల్ ఫోన్లు, కళ్యాణ లక్ష్మి చెక్కులు, ఇతర ప్రభుత్వ లబ్ధిని పంపిణీ చేసి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం 8వ పోషణ పక్వాడ పోస్టర్ ను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ గూగుల్ మీట్, పోస్టర్ ఆవిష్కరణలో అదనపు కలెక్టర్ రాజేశ్వర్, ఆర్డీఓ స్రవంతి, డిఆర్డీఓ రవీందర్, జడ్పీ సీఈఓ రవి, జిల్లా సంక్షేమ అధికారి మిల్కా, మున్సిపల్ కమిషనర్ రాజు, డిపిఓ రమేష్, మిషన్ భగీరథ ఈఈ చంద్రమోహన్, నీతి అయోగ్ ప్రోగ్రామ్ అధికారి రాహుల్, ఎంపీడీవో లు, తహసీల్దార్లు, సీడీపిఓలు, తదితరులు పాల్గొన్నారు.

# 'అరైవ్ అలైవ్' రోడ్డు భద్రత అవగాహన సదస్సు






రాంపూర్ లో ప్రజలను ఉద్దేశించి రోడ్డు భద్రత నియమాలపై మాట్లాడుతున్న ఎస్సై గణేష్

నిర్మల్ జిల్లా నర్సాపూర్ జి ఏప్రిల్ 13 అమృత్ తెలంగాణ నర్సాపూర్ జి మండలంలోని గొల్లమాడ గ్రామంలో ' ప్రజా పాలన -ప్రగతి ప్రణాళిక' భాగంగా 'అరైవ్ అలైవ్' రోడ్డు భద్రతపై అవగాహన సదస్సు నిర్వహించారు. సర్పంచ్ వసంత-లస్మయ్య, ఏఎస్ఐ శంకర్, కానిస్టేబుల్ అశోక్ పాల్గొని ప్రసంగించారు. ఏఎస్ఐ మాట్లాడుతూ.. రోడ్డు ప్రమాదాల బారిన పడి ప్రజలేశీదరో ప్రాణాలు కోల్పోతున్నారని, వాహనదారులు హెల్మెట్ ధరించాలని,మద్యం సేవించి, సెల్ ఫోన్ మాట్లాడుతూ.. డ్రైవింగ్ చేయవద్దని, మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదని, ట్రాఫిక్ నియమాలు పాటిస్తూ సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బట్టి భూమన్న, రామా గౌడ్, నాకిడి నవీన్, షరీఫ్ గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఇచ్చోడ మండలంలోని నర్సాపూర్ గ్రామంలో నూతన కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్



అమృత్ తెలంగాణ ఇచ్చోడ న్యూస్ ఇచ్చోడ మండలంలోని నర్సాపూర్ గ్రామంలో నేడు నూతన కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ ఘనంగా ప్రారంభించారు ఈ కార్యక్రమానికి స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామస్థులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు ఈ సందర్భంగా ఆడే గజేందర్ మాట్లాడుతూ, గ్రామ స్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేయడం లక్ష్యంగా ఈ కార్యాలయం ఉపయోగపడుతుందని తెలిపారు ప్రజల సమస్యలను సమీపంలోనే తెలుసుకుని త్వరితగతిన పరిష్కరించేందుకు ఇది కేంద్రంగా మారుతుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ ప్రజల పక్షాన నిలబడుతుందని, అభివృద్ధి మరియు సంక్షేమం కోసం కృషి చేస్తుందని ఆయన పేర్కొన్నారు ఈ సందర్భంగా నర్సాపూర్ గ్రామ యువ నాయకులు మధుకర్ గారి అభినందించారు ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో ఇచ్చోడ మండల అధ్యక్షుడు కళ్యాం నారాయణ రెడ్డి, సర్పంచ్లు సర్పంచ్ ఆసిఫ్ ఖాన్, కాలే రవీందర్,

ఉప సర్పంచ్ అజీమ్ సుల్తాన్, నియోజకవర్గ ఎస్సీ సెల్ చైర్మన్ కొత్తూరి లక్ష్మణ్, డీసీసీ కార్యదర్శి పురుషోత్తం రెడ్డి,ఇచ్చోడ మండల మైనార్టీ అధ్యక్షుడు అబ్దుల్ రషీద్,నాయకులు మధుకర్,యండి సద్దాం, మోసిన్ ఖాన్,ఇచ్చోడ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు క్రాంతి కుమార్,లక్ష్మణ్ తదితరులు ఉన్నారు

# కాలిపోయిన మక్క పంట రైతులను పరామర్శించిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ : రైతుకు ధైర్యం కల్పించిన ఎమ్మెల్యే

## రూ. 25 వేలు తక్షణ సహాయం అందజేత



అమృత్ తెలంగాణ ఇచ్చోడా న్యూస్ బోథ్ మండలంలోని నిగిని గ్రామానికి చెందిన జాదవ్ లవకుష్ 2.5 ఎకరాలలో మరియు జాదవ్ సోవాన్ సింగ్ గారు వేసి వేసిన మక్క పంట విద్యుత్ లైను షార్ట్ సర్క్యూట్ తో కాలిపోయిన విషయం తెలుసుకున్న గౌరవ బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ గారు ఈరోజు పంట పొలాల రైతులను ఎమ్మెల్యే అనిల్ జాదవ్ పరిశీలించారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ... రెండు రైతులు మొత్తం 4 ఎకరాల్లో వేసిన మొత్తం మక్క పంట కాలిపోవడం మరియు మొత్తం పైపులు సైతం కాలిపోయి రైతులు తీవ్రంగా నష్టపోయారని అన్నారు. ఈ సందర్భంగా నష్టపోయిన రైతులు జాదవ్ అనిత రూ. 10,000/- జాదవ్ గమ బాయి రూ. 10,000/- జాదవ్ సవన్ సింగ్ రూ. 5,000/- తక్షణ ఆర్థిక సహాయం అందజేశారు. రైతులు అధైర్యపడొద్దని తప్పకుండా ప్రభుత్వం తరపున నష్టపోయిన పంటకు నష్టపరిహారం అందేలా కృషి చేస్తానన్నారు. తక్షణమే చరవాణిలో విద్యుత్ మరియు రెవెన్యూ అధికారులతో మాట్లాడి వారి వివరాలను సమర్పించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సర్పంచుల సంఘం అధ్యక్షులు స్వామి, మాజీ ఎంపిపి తుల శ్రీనివాస్, నారాయణరెడ్డి, శ్రీధర్ రెడ్డి, రవి, రవీందర్, అంబాజి, సురేందర్ యాదవ్, మల్లేష్, ప్రశాంత్, రమణ గౌడ్, ప్రవీణ్, సాగర్ రెడ్డి, గంగమల్లు తదితరులు పాల్గొన్నారు.

# ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ ఆదిలాబాద్‌లో తెలంగాణ రాష్ట్ర డీజీపీ గారిని మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు



అమృత్ తెలంగాణ అదిలాబాద్ న్యూస్ ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ ఆదిలాబాద్‌లో తెలంగాణ రాష్ట్ర డీజీపీ గారిని మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి సాదరంగా అభినందనలు తెలిపారు


ఈ సమావేశంలో ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ గారు కూడా పాల్గొన్నారు. జిల్లా శాంతి భద్రతల పరిరక్షణ, ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలు అందించే అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు జిల్లా అభివృద్ధి, ప్రజల భద్రతకు పోలీస్ శాఖ తీసుకుంటున్న చర్యలను అభినందించారు. జిల్లా ప్రజల భద్రత కోసం పోలీసులు మరింత సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

# చలివేంద్రాన్ని ప్రారంభించిన సర్పంచ్, ఉప సర్పంచ్




అమృత్ తెలంగాణ ఇచ్చోడ న్యూస్ తీవ్ర ఎండల దృష్ట్యా, మండల కేంద్రానికి వచ్చే ప్రజల తాగునీటి కష్టాలను దృష్టిలో ఉంచుకొని నేరడిగొండ మండల కేంద్రంలో సామాజిక కార్యకర్త, భారాస నాయకులు సాబ్లే సంతోష్ సింగ్ ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని నేరడిగొండ సర్పంచ్ ఏలేటి నీలిమ రవీందర్ రెడ్డి, ఉప సర్పంచ్ గోతి గులాబ్ సింగ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏలేటి రవీందర్ రెడ్డి మాట్లాడుతూ... వివిధ పనుల మీద మండల కేంద్రానికి వచ్చే ప్రజల తాగునీటి సౌకర్యార్థం ప్రతీ సంవత్సరం చలివేంద్రాన్ని సాబ్లే సంతోష్ సింగ్ ఏర్పాటు చేయడం, అనేక సామాజిక కార్యక్రమాల్లో ఆయన ఎల్లప్పుడూ ముందుంటూ తన వంతు సమాజ సేవ చేయడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు సముద్రాల రతీష్, చిప్పరి రాజేశ్వర్,సామాజిక కార్యకర్త సాబ్లే సంతోష్ సింగ్, సాబ్లే భావ్ సింగ్, కచ్ కడ్ నాందేవ్, సాయి కిరణ్, బాల్ సింగ్, శ్రీకాంత్, రవి, సలీమ్ తదితరులు ఉన్నారు.

# నటి త్రిష నివాసానికి బాంబు బెదిరింపు



అమృత్ తెలంగాణ : చెన్నైలో ప్రముఖ నటి త్రిష కృష్ణన్ నివాసానికి బాంబు బెదిరింపు రావడం కలకలం రేపింది. గుర్తుతెలియని వ్యక్తులు ఈమెయిల్ ద్వారా పంపిన ఈ హెచ్చరికతో పోలీసులు వెంటనే అప్రమత్తమయ్యారు. పూర్తి వివరాల్లోకి వెళితే... చెన్నైలోని తేనాంపేట్ ప్రాంతంలో ఉన్న త్రిష నివాసంలో బాంబు పెట్టినట్లు పోలీసులకు సమాచారం అందింది. దీంతో పోలీసులు ఆ ప్రాంతాన్ని తక్షణమే తమ ఆధీనంలోకి తీసుకుని, భద్రతను కట్టుదిట్టం చేశారు. బాంబ్ స్క్వాడ్ నిపుణులు రంగంలోకి దిగి ఇంటి లోపల, పరిసర ప్రాంతాల్లో క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించారు. అయితే, ఎక్కడా ఎలాంటి పేలుడు పదార్థాలు లభించకపోవడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. ఈ బెదిరింపు కేవలం ఒక తప్పుడు సమాచారం అని పోలీసులు ధృవీకరించారు. ఈ తప్పుడు బెదిరింపు ఈమెయిల్ ఎక్కడి నుండి వచ్చింది? ఎవరు పంపారు? అనే కోణంలో పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. నిందితులను గుర్తించేందుకు సైబర్ క్రైమ్ విభాగం సాంకేతిక ఆధారాలను సేకరిస్తోంది. ప్రజల్లో భయాందోళనలు కలిగించే ఇలాంటి చర్యలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు.

# కులరహిత సమాజమే అంబేద్కర్ ప్రధాన లక్ష్యం: ప్రొ.బంగ్లా భారతి

అమృత్ తెలంగాణ : కులరహిత సమాజ నిర్మాణమే అంబేద్కర్ ప్రధాన లక్ష్యమని ప్రొఫెసర్ బంగ్లా భారతి అన్నారు. సమాజంలో ఉన్న అసమానతలను తొలగించడానికి విద్యే ప్రధాన సాధనమని ఆమె స్పష్టం చేశారు. అంబేద్కర్ ఆలోచనలు నేటి తరానికి మార్గదర్శకంగా నిలుస్తాయని పేర్కొన్నారు. సోమవారం సీతాఫలమండి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో భారత రాజ్యాంగ శిల్పి డా. బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రామనికి ప్రొఫెసర్ బంగ్లా భారతి ముఖ్య అతిథిగా హాజరైయ్యారు. కార్యక్రమంలో భాగంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. విద్యార్థులు ప్రసంగాలు, నినాదాల ద్వారా అంబేద్కర్ గారి సేవలను స్మరించారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు నిర్వహించిన చర్చలు విద్యార్థుల్లో సామాజిక చైతన్యాన్ని పెంపొందించాయి. ఈ కార్యక్రమానికి కళాశాల అధ్యాపకులు డా. జైపాల్, డా.కె సైదులు, బి.వెంకటేశం, డా. రాజు, రాఘవేంద్ర, రజిని , సమతావని, డా.యస్ కిషోర్, డా.వై సైదులు, ఐమాన్, రామకృష్ణ, ఈశ్వరి, శిల్ప, శ్రీనివాస్, ఇన్నారెడ్డి,విద్యార్థులు పూజ, ఆశ, సౌజన్య, సందీప్, ప్రదీప్ తదితరులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన కళాశాల సిబ్బంది, నిర్వాహకులను ప్రిన్సిపాల్ అభినందించారు.

# సర్పంచుల తీర్మానంతోనే రోడ్డు ప్రమాదాల నివారణ సాధ్యం: రాష్ట్ర డిజిపి బి. శివధర్





అమృత్ తెలంగాణ అదిలాబాద్ న్యూస్ రోడ్డు ప్రమాదాలను అరికట్టడమే లక్ష్యంగా అరైవ్ అలైవ్" కార్యక్రమం రూపుదిద్దుకుందని రాష్ట్ర డిజిపి బి. శివధర్ రెడ్డి అన్నారు. సోమవారం గుడిహత్నూర్ మండల కేంద్రంలోని ఎస్ కన్వెన్షన్ హాల్ లో జిల్లా వ్యాప్తంగా గల సర్పంచులకు నిర్వహించిన రోడ్డు భద్రత అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ రాజర్షిషాతో కలిసి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డిజిపి సర్పంచులకు పలు కీలక సూచనలు చేశారు. గ్రామాల్లో హెల్మెట్ ఉంటేనే వాహనదారులను అనుమతించేలా సర్పంచులు కఠినమైన నిర్ణయాలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. హెల్మెట్ ధరించడం, సీట్ బెల్ట్ ధరించడం, మద్య సేవించి వాహనం నడపకుండా ఉండటం వంటి ప్రాథమిక నియమాలను పాటించడం ద్వారా ప్రమాదాల సంఖ్యను గణనీయంగా తగ్గించవచ్చని తెలిపారు. ప్రతి ఒక్కరు "అరైవ్ అలైవ్" లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో రోడ్డు భద్రతపై ప్రతి సర్పంచ్, ఎస్.హెచ్.జి సభ్యులు, రిసోర్స్ పర్సన్లతో ప్రత్యేక సమావేశాలు నిర్వహించాలని కోరారు. గ్రామ పంచాయతీ ఎజెండాలో రోడ్డు భద్రతా అంశాలను చేర్చి విస్తృతంగా చర్చించాలని సూచించారు. ఇతర అభివృద్ధి ప్రణాళికలతో పాటు రోడ్డు భద్రతను ఒక ముఖ్యమైన అంశంగా తీసుకున్నప్పుడే గ్రామాలు ఆదర్శ గ్రామాలుగా మారుతాయని స్పష్టం చేశారు. ప్రమాదాల తీవ్రతను వివరిస్తూ, హెల్మెట్ ధరించకపోవడం వల్ల ప్రాణాలు కోల్పోయిన ఒక రెవెన్యూ ఉద్యోగి ఉదంతాన్ని కలెక్టర్ ఉదాహరణగా పేర్కొన్నారు. .డిజిపి గారి దిశానిర్దేశంలో జిల్లాలో ఇప్పటికే ప్రమాదాల సంఖ్య తగ్గిందని, ఇదే స్ఫూర్తితో ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేసి "అరైవ్ అలైవ్" లక్ష్యాన్ని చేరుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, అడిషనల్ ఎస్పీ మౌనిక, శిక్షణ ఐపిఎస్ రాహుల్, సర్పంచులు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# రూ. 50 లక్షలతో మార్కండేయ ఆలయ నిర్మాణానికి భూమిపూజ చేసిన వ బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్





అమృత్ తెలంగాణ ఇచ్చోడా న్యూస్ బోథ్ మండల కేంద్రంలో గల 70 సంవత్సరాల పురాతనమైన మార్కండేయ నూతన ఆలయ నిర్మాణనికి ఈరోజు నిర్వహించిన భూమిపూజ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ హాజరయి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన శిలా పలకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ.. ఆలయ నిర్మాణంలో భాగస్వామ్యం కావడం దేవుడి కల్పించిన వరమని అన్నారు. ఆ మార్కండేయుడే తన గుడి నిర్మాణానికి నా ద్వారా మోక్షం కల్పించుకున్నాడని అన్నారు.

ఈ కార్యక్రమంలో సర్పంచుల సంఘం అధ్యక్షులు స్వామి, మాజీ ఎంపిపి తుల శ్రీనివాస్, మాజీ జడ్పీటీసీ సంధ్యారాణి, నారాయణరెడ్డి, శ్రీధర్ రెడ్డి, రాజురెడ్డి, రూప్చంద్ రవి, అంబాజి, సురేందర్ యాదవ్, మల్లేష్, ప్రశాంత్, రమణ గౌడ్, ప్రవీణ్, సాగర్ రెడ్డి, గంగమల్లు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాలను తగ్గించడమే అరైవ్-అలైవ్ లక్ష్యం: ఎస్పీ : ఎస్పీ డీ జానకీ ధరావత్




అమృత్ తెలంగాణ : "గ్రామ స్థాయిలో డ్రైవింగ్ లైసెన్స్ లేని అర్హులైన వ్యక్తులను గుర్తించి, వారికి డ్రైవింగ్ లైసెన్స్ ఉండాలని జిల్లా ఎస్పీ డి. జానకి, ఐపిఎస్ అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక" 99 రోజుల కార్యాచరణలో భాగంగా సోమవారం జిల్లా వ్యాప్తంగా రోడ్డు భద్రతపై అవగాహన పెంపు లక్ష్యంగా వివిధ గ్రామాలలో గ్రామ సభలు,రోడ్డు భద్రత కార్యక్రమాలు నిర్వహణలో భాగంగా మండల పరిధిలోని రుద్రారం గ్రామంలో నిర్వహించిన "అరైవ్ అలైవ్" రోడ్డు సేఫ్టీ అవగాహన కార్యక్రమానికి జిల్లా ఎస్పీ డి.జానకి, ఐపిఎస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలను గణనీయంగా తగ్గించడం, ప్రజల్లో ట్రాఫిక్ నియమాలపై అవగాహన పెంపు చేయడం"అరైవ్ అలైవ్"కార్యక్రమం ప్రధాన లక్ష్యమని తెలిపారు. గ్రామ స్థాయిలో ఏర్పాటు చేసిన రోడ్డు భద్రత కమిటీలు స్థానిక సమస్యలను గుర్తించి,సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకుని పరిష్కారానికి చర్యలు తీసుకుంటాయని పేర్కొన్నారు. ప్రజల సురక్షిత ప్రయాణం కోసం జిల్లా పోలీసు శాఖ నిరంతరం కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు.రోడ్డు ప్రమాదాల నివారణపై వివరిస్తూ,ప్రతి ప్రమాదం ఒక కుటుంబానికి తిరిగిరాని నష్టం కలిగిస్తుందని,అందువల్ల ప్రతి వాహనదారుడు బాధ్యతతో ట్రాఫిక్ నియమాలను పాటించాల్సిన అవసరం ఉ ందని సూచించారు. డిఫెన్సివ్ డ్రైవింగ్ విధానాలపై అవగాహన కల్పిస్తూ,ముందస్తు జాగ్రత్తలు పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని వివరించారు. వాహనదారులు మద్యం సేవించి వాహనాలు నడపకూడదని, నిర్దేశిత వేగ పరిమితులను పాటించాలని, హెల్మెట్ సీట్ బెల్ట్ వినియోగాన్ని తప్పనిసరి చేయాలని సూచించారు. పాదచారులకు రహదారులపై ప్రాధాన్యత ఇవ్వడం, ట్రాఫిక్ సంకేతాలను కచ్చితంగా పాటించడం అవసరమని తెలిపారు. ప్రమాదాలు జరిగిన సందర్భాల్లో వెంటనే స్పందించి, గాయపడిన వారికి ప్రథమ చికిత్స అందిస్తూ సమీప ఆసుపత్రికి తరలించేలా సహకరించాలని యువతకు పిలుపునిచ్చారు.అదనంగా, గ్రామాల్లో ప్రమాదాలకు గురయ్యే ప్రదేశాలను గుర్తించి హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయడం, పాఠశాల స్థాయిలో రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం,యువతను వాలంటీర్గా భాగస్వామ్యం చేయడం వంటి చర్యలు చేపట్టాలని సూచించారు. రాత్రి సమయంలో రిఫ్లెక్టివ్ స్టికర్లు వినియోగం, ట్రాక్టర్లు మరియు వ్యవసాయ వాహనాలపై సురక్షిత చర్యలు పాటించడం వంటి అంశాలపై కూడా అవగాహన కల్పించారు.

"గ్రామ స్థాయిలో డ్రైవింగ్ లైసెన్స్ లేని అర్హులైన వ్యక్తులను గుర్తించి,వారికి డ్రైవింగ్ లైసెన్స్ పొందేందుకు అవసరమైన సహాయం మార్గదర్శకత్వం అందించబడుతుందని జిల్లా ఎస్పీ డి. జానకి, ఐపిఎస్ తెలిపారు.కార్యక్రమం ముగింపులో రోడ్డు భద్రత ప్రతిజ్ఞ చేయించడంతో పాటు, రోడ్డు భద్రత పోస్టర్లను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో రోడ్డు భవనాల శాఖ అధికారి సంధ్య, డీటీఓ రఘు కుమార్, ఆర్టీసీ డిపో మేనేజర్ అశోక్, మండల ఆరోగ్య అధికారి శ్రావణ్ కుమార్ వ్యవసాయ విస్తరణ అధికారులు, ఎస్సై విక్రమ్, రుద్రారం సర్పంచ్, కారుకొండ సర్పంచ్ సంతోషి భూపాల్ రెడ్డి మధుసూదన్ రెడ్డి, రాములు,రవిందర్ గౌడ్ రాజశేఖర్ రెడ్డి ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు సర్పంచ్లు నాయకులు పెద్ద సంఖ్యలో గ్రామస్థులు పాల్గొన్నారు.

# విలేఖరిపై బెదిరింపులకు పాల్పడిన వ్యక్తిపై కేసు


అమృత్ తెలంగాణ : పట్టణంలోని ఆంధ్రప్రభ దినపత్రికకు చెందిన విలేకరి కేవెల్ నారాయణరావుపై పట్టణానికి చెందిన దిలీప్ ప్రసాద్ అనే వ్యక్తి ఫోన్ లో దుర్భాషలాడుతూ బెదిరింపులకు పాల్పడిన వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు అచ్చంపేట ఎస్సై సద్దాం సోమవారం తెలిపారు. ఎస్ఐ సద్దాం వివరాల ప్రకారం.. విలేకరి నారాయణ రావు సోమవారం అచ్చంపేట ఎస్సైకి ఫిర్యాదు చేశారు. పత్రికలో రాయలేని భాషలో అసభ్య పదజాలతో మాట్లాడినట్లు ఫిర్యాదుల పేర్కొన్నారు.

# క్లోజప్ లో కుమ్మేస్తున్న చిరుత బ్యూటీ




చిరుత సినిమా తో హీరోయిన్ గా చరణ్ తో పాటు ఎంట్రీ ఇచ్చిన ముద్దుగుమ్మ నేహా శర్మ. తెలుగు లో ఈ అమ్మడు చేసిన సినిమాలు కొన్నే అయినా కూడా మంచి గుర్తింపు దక్కించుకుంది. ఇండస్ట్రీలో ఆమె అడుగు పెట్టి చాలా కాలం అయ్యింది. వచ్చిన సినిమాలు.. దక్కించుకున్న ఆఫర్లు తక్కువే అయినా కూడా వచ్చిన గుర్తింపు మాత్రం చాలా ఎక్కువే అనడంలో సందేహం లేదు. హీరోయిన్ గా ఈ అమ్మడు బాలీవుడ్ లో కూడా మంచి సినిమాల్లో నటించింది. కాని ఎక్కువ శాతం ఆఫర్లు మాత్రం దక్కించుకోలేక పోయింది. సోషల్ మీడియాలో ఈ అమ్మడు షేర్ చేస్తున్న ఫోటోలు మరియు వీడియో ల వల్ల అనూహ్యంగా మంచి పాపులారిటీని దక్కించుకుంది. హీరోయిన్ గా నేహా శర్మ సోషల్ మీడియా ఎంత పాపులారిటీని దక్కించుకుందో తెల్సిందే. చిరుత సినిమా తో హీరోయిన్ గా చరణ్ తో పాటు ఎంట్రీ ఇచ్చిన ముద్దుగుమ్మ నేహా శర్మ. తెలుగు లో ఈ అమ్మడు చేసిన సినిమాలు కొన్నే అయినా కూడా మంచి గుర్తింపు దక్కించుకుంది. ఇండస్ట్రీలో ఆమె అడుగు పెట్టి చాలా కాలం అయ్యింది. వచ్చిన సినిమాలు.. దక్కించుకున్న ఆఫర్లు తక్కువే అయినా కూడా వచ్చిన గుర్తింపు మాత్రం చాలా ఎక్కువే అనడంలో సందేహం లేదు.హీరోయిన్ గా ఈ అమ్మడు బాలీవుడ్ లో కూడా మంచి సినిమాల్లో నటించింది. కాని ఎక్కువ శాతం ఆఫర్లు మాత్రం దక్కించుకోలేక పోయింది. సోషల్ మీడియాలో ఈ అమ్మడు షేర్ చేస్తున్న ఫోటోలు మరియు వీడియో ల వల్ల అనూహ్యంగా మంచి పాపులారిటీని దక్కించుకుంది. హీరోయిన్ గా నేహా శర్మ సోషల్ మీడియా ఎంత పాపులారిటీని దక్కించుకుందో తెల్సిందే.

# రామ్ ను ఉస్తాద్ అని ఎందుకంటారో అర్థమైంది: కృతి శెట్టి



టాలీవుడ్ లో అందాల జాబిలమ్మగా కృతి శెట్టికి ఇప్పుడు ఒక రేంజ్ లో క్రేజ్ ఉంది. ఇంతవరకూ ఆమె నటించిన ప్రతి సినిమా బాక్సాఫీస్ దగ్గర భారీ విజయాలను నమోదు చేస్తూ వచ్చింది. అలా హ్యాట్రిక్ హిట్ ను తన ఖాతాలో వేసుకున్న కృతి శెట్టి నుంచి నాలుగో సినిమాగా 'ది వారియర్' వస్తోంది. ఈ నెల 14వ తేదీన విడుదలవుతున్న ఈ సినిమాతోనే ఆమె కోలీవుడ్ కి పరిచయమవుతోంది. ఈ నెల 14వ తేదీన రిలీజ్ అవుతున్న ఈ సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్ ను జరుపుకుంది. ఈ స్టేజ్ పై కృతి శెట్టి మాట్లాడింది. " రామ్ ఎనర్జీని గురించి నేను విన్నాను .. ఈ సినిమాతో చూశాను. డాన్స్ విషయానికి వస్తే ఆయన ఎనర్జీ లెవెల్స్ ను అందుకోవడం చాలా కష్టం. ఆయన డెడికేషన్ చూసి నేను ఆశ్చర్యపోయాను. ఆయనను అంతా ఉస్తాద్ అని ఎందుకు పిలుస్తారనేది నాకు అర్థమైంది. ఆయన హార్డ్ వర్క్ ను అభినందించకుండా ఉండలేం. లింగుసామి గారు డైమండ్ అనే విషయం నాకు తెలుసు. ఆయనతో సినిమా చేయడం నా అదృష్టంగా భావిస్తున్నాను. ఆయనతో కలిసి పనిచేస్తున్నప్పుడు ఆయన మనసు ఎంత మంచిదనేది అర్థమవుతుంది. 'ఉప్పెన' సినిమాకి దేవిశ్రీ సార్ ఎంత హిట్ సాంగ్స్ ఇచ్చారనేది మీకు తెలుసు. ఆయనతో కలిసి ఎప్పుడు పనిచేస్తానా అనుకున్నాను. ఆ వెంటనే ఈ సినిమా వచ్చింది. సుజీత్ గారు ఈ సినిమాలో నన్ను చాలా అందంగా చూపించారు .. అందుకు ఆయనకి నేను థ్యాంక్స్ చెబుతున్నాను. నిర్మాత శ్రీనివాస్ గారు ఎప్పుడూ నవ్వుతూనే ఉంటారు. ఆయనని చూస్తే ఒక పాజిటివ్ ఎనర్జీ వస్తుంది. ఈ సినిమాను థియేటర్ కి వెళ్లి చూడండి .. తప్ప కుండా ఎంజాయ్ చేస్తారు" అంటూ చెప్పుకొచ్చింది.

# ఆంధ్రా రుచులు కేరళలో వికటించాయా అమ్మడు?



ఇటీవలే ఓ అందమైన కేరళ కుట్టి టాలీవుడ్ లో కూడా లాంచ్ అయిన సంగతి తెలిసిందే. తొలి సినిమా రిలీజ్ సమయంలో అమ్మడు మీడియాలో చేసిన హంగామా అంతా ఇంతా కాదు. అప్పటికే సోషల్ మీడియాలో బాగా ఫేమస్ అయిన బ్యూటీకి ఆ ప్రచారం వ్యక్తిగతంగా మంచి మైలేజ్ తీసుకొచ్చింది. బ్యూటీ పేరిట ఏర్పాటైన ఫ్యాన్ ఫాలోయింగ్ ఆర్మీ గ్రూప్ ల్లో తెగ హల్చల్ చేసింది. పనిలో పనిగా కొన్ని రోజుల పాటు ఏకంగా హైదరాబాద్ లో తిష్ట వేసింది. మరోవైపు సినిమా ప్రమోషన్..ఇంకో వైపు ఖాళీ సమయం చిక్కితే సిటీ మొత్తం చుట్టేయడం. కొన్ని రోజుల పాటు ఆ బ్యూటీ సిటీ అందాల్ని ఆస్వాదించింది. పనిలో పనిగా అన్ని రకాల తెలుగింట రుచుల్ని సైతం రుచి చూసింది. వెజ్..నాన్ వెజ్ వేటిని విడిచిపెట్టలేదు. ఇక ఆంధ్రా రుచుల్ని అయితే ఏమాత్రం క్షమించలేదు. అందివాలే గానీ.. వరుస పెట్టి గుటకేసింది. ఆంధ్రాలో ఫేమస్ అయిన చేపల పులుసు..మాంసాహారాన్ని అయితే అస్సలు క్షమించలేదు. వావ్ ..సూపర్బ్ అంటూ ఒకటే జుర్రుడు. ఆ రుచులతో ఆంధ్రావంటల ప్రత్యేకత ఏంటన్నది తొలిసారి అర్ధతమైంది. ఇక్కడ వాళ్లంతా అదృష్టవంతులు. మంచి భోజన ప్రియులు అనుకుంటా? అందుకే ఇక్కడ రుచి విషయంలో ఏ వంటకం తగ్గలేదంటూ పొగిడేసింది. అందులోనూ నాన్ వెజ్ ఒక్కో ఐటమ్ స్పెషల్ నోట్లో పెట్టుకుంటే చాలు జన్మధన్యం అన్న తీరున రియాక్షన్స్ ఇచ్చింది. అదే సమయంలో ఈ వంటకాలు ఎలా చేస్తారో కూడా అడిగి తెలుసుకుంది. తప్పకుండా నాన్ వెజ్ వంటకాలు ఇంట్లో కూడా ట్రైనని ప్రామిస్ చేసింది. ఇంగ్రిడియన్స్ మొత్తం ఎలా ప్రిపేర్ చేయాలి. వాటిని ఎలా వేయాలి? ప్రోసస్ మొత్తం అడిగి తెలుసుకుంది. ఇప్పుడా మాటను నిలబెట్టుకుంది. ఆంధ్రా స్టైల్ నాన్ వెజ్ అన్నింటిని ఇంటికెళ్లిన తర్వాత సొంత కిచెన్ లో ట్రై చేసిందిట. కానీ ఊహించని విధంగా అవి వికటించినట్లు సమాచారం. చికెన్..మటన్ లో రకరకాల ఆంద్రా స్టైల్ డిషెస్ తయారు చేసిందిట. కానీ మటన్ ప్రిపరేషన్ లో తేడా కొట్టిందిట. చికెన్ టేస్ట్ యావరేజ్ గా వచ్చినా మటన్ ప్రిపేర్ చేయడంలో ఆర్డర్ చేంజ్ అయినట్లు తెలుస్తోంది.






ఈశాన్యా మహేశ్వరి హాట్ ఇన్ బ్లూ

Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309, ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- singidiamruth404@gmail.com